www.prajavinikidi.com
RNI.No :TELTEL/2023/85745

# ప్రజా వినికిడి

మా అక్షరం-మీ ఆయుధం
తెలుగు దినపత్రిక

**విలేకరులు కావలెను**

తెలంగాణ, ఆంధ్ర రాష్ట్ర వ్యాప్తంగా వెలువడుచున్న

ప్రజా వినికిడి — మా అక్షరం-మీ ఆయుధం — తెలుగు దినపత్రిక

తెలుగు దినపత్రిక నందు పనిచేయుటకు
జర్నలిజంపై ఆసక్తి కలిగిన విలేఖరులు కావలెను

ఆసక్తి గలవారు సంప్రదించండి
8978701613,70306545

సంపుటి - 2 సంచిక -235 గురువారం 7 నవంబర్ 2024 ఎడిటర్ : మారేపల్లి అశోక్ పేజిలు -6 వెల - 3/-

Published From Hyderabad : Cerculated in Hyderabad Rangareddy,Nalgonda,Khammam,Warangal,Mahaboobnagar,Medak and All Distircts



## వైట్ హౌస్ కింగ్ డొనాల్డ్ ట్రంప్

- ఇప్పటికే 277 ఎలక్టోరల్ ఓట్లతో విజయ దుందుభి
- 226 ఓట్లకే పరిమితమైన హ్యారీస్
- 26 రాష్ట్రాలలో ట్రంప్ కే పట్టం
- రెండో సారి అధ్యక్ష పీఠంపై ట్రంప్
- ట్రంప్ గెలుపుతో భారత్ బంధం మరింత బలోపేతం
- అభినందనలు తెలిపిన మోడీ



2లో

# దేశ నిర్మాణంలో భాగస్వామ్యం కావాలి

**నైపుణ్య శిక్షణ అందించేందుకు స్కిల్స్ వర్సిటీ -సామాజిక న్యాయం కోసమే కులగణన సర్వే**
**విద్యార్థులతో ముఖాముఖిలో సిఎం రేవంత్**



హైదరాబాద్, నవంబర్ 6 ప్రజావినికిడి :
విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించడమే తమ లక్ష్యమని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. విద్యార్థులకు చదువుతో పాటు స్కిల్స్ కూడా అవసరమని అన్నారు. అందుకే యంగ్ ఇండియా స్కిల్ వర్సిటీ పెట్టమాని అన్నారు. విద్యార్థులకు ఇబ్బంది లేకుండా నాణ్యమైన భోజనం కోసం డైట్ ఛార్జీలు పెంచామని అన్నారు. విద్యార్థులతో ముఖాముఖి కార్యక్రమంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడారు. అందరికి విద్య, వైద్యం, ఉపాధి అవకాశాలు కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని స్పష్టం చేశారు. అందుకే డైట్, కాస్మోటిక్ చార్జీలు పెంచామని తెలిపారు. 21వేల మంది ఉపాధ్యాయులకు పదోన్నతులు కల్పించినట్లు చెప్పుకొచ్చారు. 11,062 ఉపాధ్యాయ పోస్టులు భర్తీ చేశామన్నారు. దేశ నిర్మాణంలో భాగస్వామ్యం కావాలని విద్యార్థులకు



సూచించారు. సామాజిక న్యాయం అందించేందుకు ప్రభుత్వం కుల గణన సర్వే నిర్వహిస్తోందని.. ఎస్సీ,ఎస్టీ, బీసీ, మైనార్టీల కోసం యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ నిర్మిస్తున్నామని చెప్పారు. ప్రతీ నియోజకవర్గంలో 20 నుంచి 25 ఎకరాల్లో ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ నిర్మిస్తున్నామని తెలిపారు. వచ్చే అకడమిక్ ఇయర్ లోగా నిర్మాణాలు పూర్తి చేయాలని ప్రభుత్వం భావిస్తోందన్నారు

మిగతా 2లో.

## గవర్నర్‌తో సిఎం భేటీ

కులగణనపై వివరించిన సిఎం



2లో.

## ఫార్ములా ఈ కార్ రేసింగ్ వ్యవహారం

: అక్రమాలపై కూపీ లాగుతున్న ఎసిబి



## హైడ్రాపై బ్యాంకర్లకు ఆందోళన అవసరం లేదు

- హైడ్రా కూల్చివేతల భయం... బ్యాంకర్లకు భట్టి విక్రమార్క భరోసా
- ప్రజాభవన్‌లో బ్యాంకర్లతో భట్టివిక్రమార్క సమావేశం
- స్వయం సహాయక బృందాలకు రుణాలు ఇవ్వాలని సూచన



హైదరాబాద్,నవంబర్ 6 ప్రజావినికిడి :
బ్యాంకర్లు హైడ్రా గురించి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని.. హైడ్రా భవనాల నిర్మాణాలకు అనుమతులు ఇవ్వదని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. బుధవారం ప్రజా భవన్లో ఏర్పాటుచేసిన ప్రత్యేక బ్యాంకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. జీహెచ్ఎంసీ, టౌన్‌ప్లానింగ్ వంటి ప్రభుత్వ విభాగాలు అన్ని అంశాలు పరిశీలించి నిర్మాణాలకు అనుమతులు ఇస్తాయని, ఏ ప్రభుత్వమైనా వీటిని కొనసాగిస్తాయని వివరించారు.

మిగతా 2లో.

## ఈ ప్రభుత్వం అశాశ్వతం.. మేమే శాశ్వతం

- వచ్చేది మళ్లీ మా ప్రభుత్వమే
- ఆడించినట్లు ఆడితే చర్యలు తీసుకుంటాం
- ఐఏఎస్ అధికారులకు, ఇంజనీర్లకు కేటీఆర్ తీవ్ర హెచ్చరిక
- మంత్రి పొంగులేటి... అదానీ కాళ్లు పట్టుకున్నారన్న కేటీఆర్

హైదరాబాద్,నవంబర్ 6 ప్రజావినికిడి :
ఈ ప్రభుత్వం అశాశ్వతం..మేమే శాశ్వతం..మళ్లీ వచ్చేది మా ప్రభుత్వమే.. అధికారులు ఒళ్లు ద్దర పెట్టుకుని పని చేయాలి. సిఎం రేవంత్ పదవి ఊడడం ఖాయం. ఆయన ఆడించినట్లు ఆడితే తరవాత మూల్యం చెల్లంఇచుకోక తప్పదు.. అంటూ బిఆర్ఎస్ వర్కింగ్ ప్రసిడెంట్ కెటిఆర్ ఘాటు హెచ్చరికలు చేశారు. ఆడించినట్లు ఆడితే ఉన్నతాధికారుల ఉద్యోగాలు ఊడగొడుతామని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ హెచ్చరించారు.

మిగతా 2లో.



## కులగణన సర్వే ప్రారంభం

- సర్వేతో అన్ని వర్గాలకు న్యాయం జరుగుతుంది
- దుష్ప్రచారాలను నమ్మొద్దని హితవు
- జీహెచ్ఎంసీలో ప్రారంభించిన మంత్రి పొన్నం

హైదరాబాద్,నవంబర్ 6 ప్రజావినికిడి :
ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కులగణన తెలంగాణ వ్యాప్తంగా ప్రారంభమైంది. బుధవారం ఉదయం జీహెచ్ఎంసీ కార్యాలయంలో మంత్రి పొన్నం ప్రభాకర్ సర్వేను ప్రారంభించారు. సర్వే రిపోర్ట్ ఆధారంగానే స్థానిక సంస్థల్లో బీసీ రిజర్వేషన్లు ఖరారుకానున్నాయి. కుల గణన అనంతరం పంచాయితీ ఎన్నికలకు వెళ్లే ఆలోచనలో రేవంత్ ప్రభుత్వం ఉన్నట్లు తెలుస్తోంది.సమగ్ర కుటుంబ సర్వేకు ప్రజలు సహకరించాలని మంత్రి పొన్నం ప్రభాకర్ కోరారు. బుధవారం ఉదయం జీహెచ్ఎంసీ కార్యాలయంలో సమగ్ర కుటుంబ సర్వేను మంత్రి ప్రారంభించారు. ఎన్యుమరేటర్లకు సర్వే కిట్‌లను అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ... రాష్ట్రవ్యాప్తంగా ఈరోజు నుంచి సమగ్ర



కుటుంబ సర్వే జరుగుతుందని.. 150 ఇండ్లకు ఒక ఎన్యుమరెటర్ సర్వే వివరాలు తీసుకుంటున్నారని తెలిపారు. మొదటి మూడు రోజులు ఇండ్లకు స్టిక్కెర్ అంటిస్తారన్నారు. ఆ తర్వాత ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు ఇళ్లకు వెళ్లి వివరాలు సేకరిస్తారన్నారు. ఈ సర్వేకు ప్రజలంతా సహకరించాలని కోరారు. రాష్ట్రవ్యప్తంగా కోటి 17 లక్షల 44 వేల ఇళ్లు ఉన్నాయని.. సర్వే కోసం 87 వేల 900 ఎన్యుమరెటర్లు నియమించామన్నారు. మిగతాది 2లో...

## 'పీఎం-విద్యాలక్ష్మి'కి కేంద్ర కేబినెట్ ఆమోదం

**ఎఫ్‌సీఐలో మూలధన అవసరాలకు రూ.10,700 కోట్లు**



**న్యూ ఢిల్లీ**,నవంబర్ 6 ప్రజావినికిడి :
విద్యార్థులకు కేంద్రం గుడ్‌న్యూస్ చెప్పింది. పీఎం-విద్యాలక్ష్మి పథకానికి కేంద్ర క్యాబినెట్ బుధవారం ఆమోదం తెలిపింది. ప్రధాని నరేంద్ర మోడీ అధ్యక్షతన జరిగిన క్యాబినెట్ సమావేశంలో పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. పీఎం-విద్యాలక్ష్మీ పథకం ద్వారా దేశవ్యాప్తంగా 860 విద్యాసంస్థల్లో ప్రవేశాలు పొందిన విద్యార్థులకు కేంద్రం హామీతో రూ.7.50 లక్షల వరకు రుణం లభించనుంది. రుణంలో 75 శాతం వరకు బ్యాంకులకు కేంద్ర ప్రభుత్వం గ్యారంటీ ఇవ్వనుంది. క్యాబినెట్ నిర్ణయాలను కేంద్ర రైల్వే మంత్రి అశ్వినీ వైష్ణవ్ మీడియాకు వెల్లడిస్తూ.. ఎఫ్‌సీఐలో మూలధన అవసరాలకు రూ.10,700 కోట్లను కేటాయించేందుకు క్యాబినెట్ ఆమోదం తెలిపినట్లు పేర్కొన్నారు. ఇక పీఎం విద్యాలక్ష్మి పథకం ద్వారా ఏటా 22లక్షల మందికి పైగా ప్రతిభావంతులైన విద్యార్థులకు లబ్ది చేకూరనుంది. ఇది సరళమైన, పారదర్శకమైన స్టూడెంట్ ఫ్రెండ్లీ ప్రక్రియ అని మంత్రి తెలిపారు. రూ.8లక్షల లోపు వార్షిక ఆదాయం ఉన్నవారికి ఈ పథకం వర్తింపజేయనున్నారు. రూ.10లక్షల వరకు రుణాలపై రూ.3శాతం వడ్డీరాయతీ కల్పించనున్నారు.

# వైట్ హౌస్ కింగ్ ట్రంప్

నవంబర్ 6 ప్రజావినికిడి :
అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో రిపబ్లికన్ పార్టీ అభ్యర్థి డొనాల్డ్ ట్రంప్ మరోసారి అగ్రరాజ్య పీఠాన్ని అధిరోహించబోతున్నారు. ఇప్పటి వరకు విడుదలైన ఫలితాల్లో ట్రంప్ 277 ఎలక్టోరల్ ఓట్లతో విజయ దుందుభి మోగించారు. అధ్యక్ష పీఠం దక్కించుకోవాలంటే 270 ఎలక్టోరల్ ఓట్లు అవసరం.. ఆ మార్క్ ను దాటేసిన ట్రంప్ 300 మార్క్ దిశగా సాగుతున్నారు. కమలా హారిస్ కు 226 ఎలక్టోరల్ ఓట్లు పోల్ అయ్యాయి. ఎన్నికల ఫలితాలు మొదలైనప్పటి నుంచి కూడా ట్రంప్ ముందంజలోనే ఉన్నారు.ఈ ఎన్నికల్లో ఎంతో ముఖ్యమైన స్వింగ్ స్టేట్స్ ఫలితాల్లో కాస్తా అటు ఇటు అయినప్పటికీ కూడా ట్రంప్ నే విజయం వరించింది. ముందు నుంచి కూడా ఎన్నికల్లో గెలుపు మీద ట్రంప్ ధీమా వ్యక్తం చేశారు. అనుకున్నట్లుగానే ఆయనే గెలిచారు. మొత్తం 50రాష్ట్రాల్లో ఎన్నికలు జరగగా ఆ వెంటనే కౌంటింగ్ ప్రారంభించారు.. ఇప్పటికే 44 రాష్ట్రాల ఫలితాలు విడుదలయ్యాయి.. మరో ఆరు రాష్ట్రాల ఫలితాలు వెల్లడి కావాల్సి ఉంది.. వాటిలో ఆయిదు రాష్ట్రాల్లో ట్రంప్ అధిక్యంలో ఉండగా, ఒక్క రాష్ట్రంలో మాత్రం కమలా హ్యారీస్ ముందజంలో ఉన్నారు. మొత్తంగా ట్రంప్ ఇప్పటి వరకు 26 రాష్ట్రాల్లో విజయం సాధించగా, కమలా హ్యారీస్ 18 రాష్ట్రాలకే పరిమితమయ్యారు.

### రెండోసారి అధ్యక్ష పీఠం

277 ఎలక్టోరల్ ఓట్లతో మేజిక్ ఫిగర్ క్రాస్ చేసిన ట్రంప్, 67,204,711 పాపులర్ ఓట్లు సాధించారు. అమెరికా 47వ అధ్యక్షుడిగా ప్రమాణస్వీకారం చేయనున్నారు. గతంలో అమెరికా అధ్యక్షుడిగా పనిచేసిన ట్రంప్ రెండోసారి అధ్యక్ష పీఠం ఎక్కబోతున్నారు.మేజిక్ ఫిగర్‌కు 44 ఎలక్టోరల్ ఓట్ల దూరంలో హ్యారిస్ ఆగిపోయారు. చివర్లో గట్టి పోటీ ఇచ్చినా స్వింగ్ స్టేట్స్ లో ట్రంప్ ఆధిపత్యం కొనసాగడంతో కమలా ఓటమి పాలవ్వక తప్పలేదు. %మొదటి నుంచి చివరి వరకూ ట్రంప్ దూకుడు కొనసాగింది. ఒక సమయంలో స్లో అయిన ట్రంప్ 230 ఓట్ల దగ్గర చాలాసేపు నిలిచిపోయారు. ఆ సమయంలో కమలా హ్యారిస్ వేగంగా అందుకుని గట్టి పోటీ ఇచ్చారు. 226 ఓట్ల దగ్గర కమలా ఆగిపోయారు. కమల హ్యారిస్‌కు 62,303,005 పాపులర్ ఓట్లు రాగా చివర్లో ట్రంప్ మెరుపు వేగంతో అధ్యక్షుడిగా ఎన్నికయ్యారు.

### టంప్ గెలుపుతో భారత్ బంధం మరింత బలోపేతం

#### అభినందనలు తెలిపిన ప్రధాని మోడీ

అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో విజయం సాధించిన రిపబ్లికన్ అభ్యర్థి డొనాల్డ్ ట్రంప్‌నకు ప్రధాని నరేంద్ర మోదీ శుభాకాంక్షలు తెలిపారు. ట్రంప్ చరిత్రాత్మక విజయం సాధించారని ఎక్స్ లో ట్విట్ చేశారు. తమ మైత్రి వల్ల భారత్-అమెరికా బంధం బలోపేతం అవుతుందని ఆకాంక్షిస్తున్నట్లు పేర్కొన్నారు. రెండు దేశాల ప్రజల జీవితాలు మెరుగుపరుద్దమని, ప్రపంచ శాంతి, సుస్థితర, శ్రేయస్సు కోసం పనిచేద్దామని పిలుపునిచ్చారు. అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో ట్రంప్ విజయ దుందుభి మోగిస్తున్నారు. ట్రంప్ మ్యాజిక్ ఫిగర్ 270 దాటేశాడు.. స్వింగ్ స్టేట్స్‌లో ట్రంప్ సత్తా చాటారు. ఈ ఫలితాలపై ట్రంప్ కూడా స్పందించాడు. తన జీవితంలో ఇలాంటి క్షణం ఎప్పుడూ చూడలేదని, అమెరికా ప్రజల కష్టాలు తీరబోతున్నాయని చెప్పారు. అమెరికా ప్రజలు ఇలాంటి విజయాన్ని ఎప్పుడూ చూడలేదన్నారు. అమెరికాకు పూర్వవైభవం తెస్తానని పేర్కొన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలు అమలుచేస్తానని, తన గెలుపుతో అమెరికాకు మేలు జరుగుతుందన్నారు. స్వింగ్ రాష్ట్రాల్లో తాను ఊహించిన దానికంటే ఎక్కువ ఓట్లు వచ్చాయని చెపుకొచ్చారు. తనకు 315కు పైగా ఎలక్టోరల్ ఓట్లు వస్తాయని ధీమా వ్యక్తం చేశారు. తన విజయానికి సహకరించిన వారందరికీ ధన్యవాదాలు తెలియజేశారు. సెనెట్‌తో పాటు కాంగ్రెస్‌లో కూడా తమకే ఆధిక్యమని ఉందన్నారు. కొత్త చట్టాలను తీసుకురావడానికి తమకు ఇబ్బందులు లేవని, అమెరికాకు స్వర్ణయుగాన్ని తీసుకొస్తామని చెప్పారు. అసాధ్యాన్ని అమెరికా ప్రజలు సుసాధ్యం చేశారన్నారు. ఎవరైనా చట్టబద్ధంగానే దేశంలోకి రావాలని, సరిహద్దులను నిర్ణయిస్తామన్నారు. మస్క్ సహా తన విజయం కోసం పనిచేసిన వారికి ధన్యవాదాలు తెలియజేశారు. తన విజయంలో ఎలాన్ మస్క్‌దే కీలకపాత్ర ఉందని, అమెరికా రాజకీయాల్లో కొత్త స్టార్ ఎలాన్ మస్క్ అని కొనియాడారు. ఉపాధ్యక్షుడిగా జేడీ వాన్స్ తనకు సరైన ఛాయిస్ అని చెప్పుకొచ్చారు.

# కులగణన సర్వే ప్రారంభం

(మొదటి పేజీ తరువాయి)

గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో 28 లక్షల ఇండ్లు ఉండగా 19 వేలకుపైగా ఎన్యుమరేటర్లు నియమించామని తెలిపారు. ఈ సర్వే ద్వారా వచ్చే డేటాతో అన్ని వర్గాల వారికి భవిష్యత్‌లో న్యాయం జరిగేలా చేస్తామన్నారు. కొందరు ఈ సర్వేను రాజకీయం చేయాలని చూస్తున్నారని.. వారి మాటలు ప్రజలు నమ్మొద్దన్నారు. సర్వేలో ఏమైనా సమస్యలు ఉంటే ప్రతిపక్షాలు తనను అడగాలని అన్నారు. ప్రజల సహకారం ఉంటేనే సర్వే సక్సెస్ అవుతుందని తెలిపారు. అందరి సలహా సూచనలు తీసుకున్న తర్వాతనే సర్వే ప్రశ్నలు తయారు చేశామన్నారు. ఆధార్ కార్డు వివరాలు ఆప్షనల్ మాత్రమే అని స్పష్టం చేశారు. ఎలాంటి పత్రాల జిరాక్సులు ఇవ్వాల్సిన అవసరం లేదని మంత్రి పొన్నం ప్రభాకర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమానిక మేయర్ విజయలక్ష్మి, డిప్యూటీ మేయర్ , హైదరాబాద్ కలెక్టర్ అనుదీప్, జీహెచ్ఎంసీ అధికారులు హాజరయ్యారు.గ్రేటర్ హైదరాబాద్‌లో సర్వే కోసం 18, 723 మంది ఇన్యుమరెటర్లు, 1870 మంది సూపర్ వైజర్లను ప్రభుత్వం నియమించింది. గ్రేటర్‌లో నేటి నుంచి 8 వరకు అంటే.. రెండు రోజుల పాటు మొదట ఇంటింటికి వెళ్లి సర్వే సమాచారాన్ని సిబ్బంది ఇవ్వనుంది.

# హైడ్రాపై బ్యాంకర్లకు ఆందోళన అవసరం లేదు

(మొదటి పేజీ తరువాయి)

హైడ్రా సెక్యూరిటీ, ట్రాఫిక్ నియంత్రణ, అక్రమార్కులు పార్కులు, సరస్సులు ఆక్రమించుకోకుండా చూస్తుందని తెలిపారు. ప్రభుత్వంలోని కొన్ని శాఖలకు బ్యాంకింగ్ రంగం ద్వారా చేయూతను అందించాలని ఉద్దేశంతో ప్రత్యేకంగా సమావేశం నిర్వహించినట్లు తెలిపారు. కుటుంబాలకు ఆర్థికంగా చేయూతను ఇవ్వాలనేదే మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం వెనుక ఉన్న ఉద్దేశమన్నారు. స్వయం సహాయక సంఘాలకు ఈ ఏడాది 20వేల కోట్ల వడ్డీ లేని రుణాలు ఇవ్వాలన్నారు భట్టి విక్రమార్క.. కార్పొరేట్ కమర్షియల్ బ్యాంకులు తొమ్మిది నుంచి.. 13 శాతం వరకు వడ్డీ వసూలు చేస్తున్నాయి. బ్యాంకర్లు సామాజిక బాధ్యతతో పనిచేయాలి. రుణాలు ఇచ్చే ముందు ఉన్న నిబంధనలు సరళ తరం చేయాలి. ప్రైవేటు విభాగాల్లో బ్యాంకర్లు ఇచ్చిన రుణాల రికవరీ శాతం తక్కువగా ఉంటుంది. అదే స్వయం సహాయక సంఘాల సభ్యులకు ఇచ్చిన రుణాల రికవరీ శాతం చూస్తే 98 శాతానికి పైగా ఉంది. హైదరాబాదులో 3000 కోట్ల వడ్డీ లేని రుణాలు మహిళలకు ఇవ్వాలని నిర్ణయించాం. వాటిని ఐదు వేల కోట్లకు తీసుకువెళ్లాలి. అని ఆయన సంబంధిత అధికారులను ఆదేశించారు.ద

# దేశ నిర్మాణంలో భాగస్వామ్యం కావాలి

.(మొదటి పేజీ తరువాయి)

చదువుతో పాటు స్కిల్ ఉంటేనే ఉద్యోగాలు లభిస్తాయన్నారు. అందుకే విద్యార్థి, నిరుద్యోగులకు నైపుణ్య శిక్షణ అందించేందుకు యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ ఏర్పాటు చేశామని పేర్కొన్నారు. టాటా ఇనిస్టిట్యూట్ సహకారంతో ఐటీఐలను ఏటీసీలుగా మారుస్తు న్నామని.. సాంకేతిక నైపుణ్యంతో పాటు ప్రభుత్వం ఉద్యోగ భద్రతను కల్పిస్తోందని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. చదువుతో పాటు విద్యార్థులు క్రీడల్లోనూ రాణించాలి.. విద్యార్థులు క్రీడల్లో రాణించాలని వారిని ప్రోత్సహించే ప్రయత్నం చేస్తున్నాం.వచ్చే ఒలింపిక్స్ లక్ష్యంగా యంగ్ ఇండియా స్పోర్ట్స్ యూనివర్సిటీ ఏర్పాటు చేయబోతున్నాం. ఇవాళ్టి విద్యార్థులు రేపటి పౌరులుగా మారి తెలంగాణ అభివృద్ధిలో భాగస్వాములు కావాలి. సచివాలయం రాష్ట్రానికి గుండెకాయ లాంటిది. ఉన్నత చదువులు చదివి భవిష్యత్ లో మీరు సచివాలయంలో అడుగు పెట్టాలని? పరిపాలనలో భాగస్వాములు కావాలని ఆకాంక్షిస్తున్నా. గంజాయి, డ్రగ్స్ ఎక్కడ కనిపించినా 100కు డయల్ చేసి సమాచారం అందించండి. వ్యసనాలకు బానిసైతే జీవితాలు నాశనం అవుతాయి. ప్రతీ ఒక్కరు సామాజిక బాధ్యతను అలవరచుకోవాలి. 14 నవంబర్ న 15వేల
మంది విద్యార్థులతో ఒక మంచి కార్యక్రమం తీసుకుంటున్నాం. అదే రోజు ఫేజ్-2 ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ మంజూరు చేయబోతున్నామని సీఎం తెలిపారు. ప్రభుత్వ వసతిగృహ విద్యార్థులకు డైట్, కాస్మోటిక్ చార్జీలు పెంచిన నేపథ్యంలో సచివాలయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి సంక్షేమ హాస్టల్స్ విద్యార్థులు కృతజ్ఞతలు తెలిపారు.

# గవర్నర్‌తో సిఎం భేటీ

#### కులగణనపై వివరించిన సిఎం



హైదరాబాద్‌నవంబర్ 6 ప్రజావినికిడి : తెలంగాణ గవర్నర్ జిష్ణుదేవ్ వర్మతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బుధవారం రాజ్‌భవన్‌లో సమావేశమయ్యారు. తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కుల గణనకు సంబంధించిన వివరాలను ఈ సందర్భంగా గవర్నర్ వర్మకు ఆయన తెలిపారు. దేశానికి రోల్ మోడల్‌గా నిలిచేలా సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే నిర్వహిస్తున్నట్లు గవర్నర్‌కు సీఎం రేవంత్ రెడ్డి వివరించారు. ఈ భేటీలో సీఎం రేవంత్, ప్రభుత్వ సలహాదారులు వేం నరేందర్ రెడ్డి, షబ్బీర్ అలీతోపాటు ఎంపీలు బలరాం నాయక్, కిరణ్ కుమార్ రెడ్డి, రాజ్‌భవన్ సెక్రటరీ బుర్రా వెంకటేశం తదితరులు పాల్గొన్నారు. 2025లో చేపట్టే దేశవ్యాప్త జనగణలో తెలంగాణ సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కులసర్వేను పరిగణలోకి తీసుకునే అంశాన్ని కేంద్రం దృష్టికి తీసుకెళ్లాలని గవర్నర్‌ను సీఎం కోరారు. ఈ సందర్భంగా తన సోదరుడి కూతురు వివాహానికి గవర్నర్‌ను రేవంత్ రెడ్డి ఆహ్వానించారు.

# కుల వివక్ష నిర్మూలనకే కుల గణన: కొండా సురేఖ



హైదరాబాద్,నవంబర్ 6 ప్రజావినికిడి : రాష్ట్రంలో కుల వివక్షను పోగొట్టడానికే కుల గణన సర్వే చేస్తున్నారని మంత్రి కొండా సురేఖ తెలిపారు. సర్వే ద్వారా నష్టపోయిన కులాలలకు న్యాయం జరుగుతుందని అన్నారు. ఆయా వర్గాలను ఆదుకునేందుకు పనికి వస్తుందని అన్నారు. కొంతకాలంగా కొన్ని కులాలు తీవ్ర వివక్షకు గురవుతున్నాయని చెప్పారు. హైదరాబాద్‌లోని గాంధీభవన్‌లో జరిగిన 'మంత్రులతో ప్రజల ముఖాముఖి' కార్యక్రమంలో మాట్లాడారు. ప్రజల నుంచి వచ్చిన వినతులను పరిశీలించి సమస్యలు పరిష్కరించాలని సంబంధిత అధికారులకు ఫోన్‌లో ఆదేశించారు. ఈ సర్వేతో తెలంగాణ దేశానికే ఆదర్శంగా నిలుస్తుందన్నారు. కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ కులంతో భాజపాకు ఏం పని అని ప్రశ్నించారు. రాహుల్ కులం తెలియాలంటే దేశంలో కులగణన చేయండి.. కుల పత్రంతో ఆయన ఇంటికి వెళ్తే చెబుతారని ఎద్దేవా చేశారు. భాజపా కొన్ని వర్గాలకే న్యాయం చేస్తుందని మంత్రి మండిపడ్డారు.

# ఈ ప్రభుత్వం అశాశ్వతం..మేమే శాశ్వతం

(మొదటి పేజీ తరువాయి)

తెలంగాణలో వచ్చేది బీఆర్ఎస్ ప్రభుత్వమేనని, సీఎం రేవంత్ రెడ్డి, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ,మెగా కృష్ణారెడ్డిలు తెలంగాణను దోచుకుంటున్నారని ఆయన ఆరోపించారు. బుధవారం కేటీఆర్ తెలంగాణ భవన్‌లో మీడియాతో మాట్లాడారు.. నీటి ప్రాజక్టుల పేరుతో ముఖ్యమంత్రి భారీ స్కాంలకు తెర తీశారని, మంత్రి పొంగులేటి రాఘవ కన్‌స్ట్రక్షన్స్, మెగా కృష్ణారెడ్డి కంపెనీలు పంచుకుంటున్నాయని విమర్శించారు. దీనిపై కేంద్ర సహాయమంత్రి బండి సంజయ్ ఎందుకు మాట్లాడటం లేదని కేటీఆర్ ప్రశ్నించారు. భారీ స్కాంలు జరుగుతుంటే.. కేంద్ర ప్రభుత్వం ఏం చేస్తోందని నిలదీశారు. క్యాబినెట్‌లో ఉంటే మంత్రి పొంగులేటి కంపెనీకి కాంట్రాక్టులు ఎలా ఇస్తారన్నారు. పొంగులేటి జైలుకు పోవటానికి రెడీగా ఉండాలన్నారు. వాళ్ళు, ఈళ్ళు జైలుకు పోతారని చెప్పటానికి పొంగులేటి ఎవరని ప్రశ్నించారు. పొంగులేటి ఏమైనా హోంమంత్రినా.. అని అన్నారు. బాంబులు పేల్చుడు కాదు.. ముందు పొంగులేటి జైలు పోవటానికి రెడీగా ఉంటాలని కేటీఆర్ అన్నారు. మూసీ ప్రాజెక్ట్ కోసం సీఎం రేవంత్ రెడ్డి ఆగమాగం అవుతున్నారని, మూసీ ప్రాజెక్ట్ కాంట్రాక్టు సైతం మెగా కృష్ణారెడ్డికి చెందిన ఈస్ట్ ఇండియా కంపెనీకి ఇవ్వనున్నారని అన్నారు. మహారాష్ట్ర, ఢిల్లీకి మూటలు వెళ్తున్నాయని, తెలంగాణలో బీజేపీ, కాంగ్రెస్ పార్టీలు కలసి పనిచేస్తున్నాయని ఆరోపించారు. బీజేపీ, కాంగ్రెస్‌లను ప్రజాక్షేత్రంలో ఎదుర్కొంటామని, పొంగులేటిపై ఈడీ రైడ్స్ జరిగితే చర్యలు ఎందుకు తీసుకోలేదని కేటీఆర్ ప్రశ్నించారు. కాళేశ్వరం నీళ్లను గండి పేటలో కలిపి మూసీలోకి పంపిస్తారంట.. దీనికోసం రూ. 5,500 కోట్లు ఖర్చు చేస్తారంట.. ఇది మరొక కుంభకోణమని కేటీఆర్ ఆరోపించారు. కొండ పోచమ్మ సాగర్ నుంచి గోదావరి నీళ్లను హైదరాబాద్ తెచ్చేందుకు రూ. 11 వందల కోట్లతో ఖర్చుతో అన్ని సిద్ధం చేశామని తెలిపారు. కానీ పెద్ద ఎత్తున కుంభకోణం చేసేందుకే దీన్ని రూ. 5,500 కోట్లకు పెంచారని అన్నారు. ఈ ప్రాజెక్ట్‌ను కూడా ఈస్ట్ ఇండియా కంపెనీ అన్న మేఘా సంస్థకే ఇవ్వటానికి అన్ని ఒప్పందాలు కుదుర్చు కున్నారని చెప్పారు. ఐఏఎస్ అధికారులు, ఇంజనీర్లు రేవంత్ రెడ్డి చెప్పినట్లు సంతకం పెడితే మేము అధికారంలోకి వచ్చాక విచారణ తప్పదని.. వాళ్ల ఉద్యోగాలు ఊడటం ఖాయమని హెచ్చరించారు. ఎక్కడ బిడ్ లు చేస్తున్నారో ఆ సంస్థ పేరు కూడా మాకు తెలుసని చెప్పారు..
ఆరు గ్యారంటీలకు, హామీలు అమలు చేసేందుకు, ఉద్యోగులకు డీఏ ఇచ్చేందుకు కూడా పైసలు లేవని రేవంత్ రెడ్డి అన్నారని కేటీఆర్ తెలిపారు. కానీ మూసీ ప్రాజెక్ట్ కోసం మాత్రం ఆగమేఘాల మీద పనులు చేసే కుట్ర చేస్తున్నారని విమర్శించారు. దాన్ని కూడా ఈస్ట్ ఇండియా కంపెనీ అయిన మేఘా ఇవ్వటానికి అన్ని సిద్ధం చేసుకున్నారని మండిపడ్డారు. ఇప్పటికే మన వద్ద నుంచి మహారాష్ట్ర కు మూటలు పోయాయని.. ఢిల్లీకి కూడా ఈ కంపెనీ ద్వారా మూటలు పంపిస్తారని ఆరోపించారు. రేవంత్ రెడ్డికి చిత్తశుద్ధి ఉంటే వెంటనే ఈస్ట్ ఇండియా కంపెనీ అని నువ్వు అన్న సంస్థ పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ మొత్తం కుంభకోణాలను ముందే ప్రజలకు వివరిస్తున్నానని తెలిపారు. ఎందుకు మీరు ఈ దోపిడీలు చేస్తున్నారో మాకు తెలుసని అన్నారు. రేవంత్ రెడ్డి చెప్పినట్లు చేస్తే అధికారుల ఉద్యోగాలు కూడా రేవంత్ రెడ్డి ఉద్యోగం పోయినట్లు పోతుందని హెచ్చరించారు. కేబినెట్‌లో కూర్చున్న మంత్రి పొంగులేటికి సంబంధించిన కంపెనీకి ఈ పనులు ఇస్తారా అని కేటీఆర్ ప్రశ్నించారు. ఆఫీస్ ఆఫ్ ప్రాఫిట్ అనే నిబంధన ఉందన్న విషయమన్న అసలు తెలుసా అని నిలదీశారు. సీఎం రేవంత్ రెడ్డికి సహాయ మంత్రి అయిన బండి సంజయ్ ఎందుకు దీని మీద మాట్లాడటం లేదని ప్రశ్నించారు. మోదీ ఇతర రాష్ట్రాల్లో తెలంగాణ గురించి మాట్లాడతాడు. కానీ ఇక్కడ ఎలాంటి చర్యలు ఉండవని విమర్శించారు. బావమరిదికి అమృత్ టెండర్లు.. మేఘా, రాఘవ సంస్థలకు ప్రాజెక్టులను రేవంత్ రెడ్డి పంచుతున్నారని కేటీఆర్ విమర్శించారు. ఈ దేశంలో చట్టాలు ఉన్నాయా? ఇంత బహిరంగంగా దోపిడీ చేస్తుంటే ఈడీ లు విజిలెన్స్ లు ఏం చేస్తున్నాయని ప్రశ్నించారు. బీఆర్ఎస్ మీదికి మాత్రమే ఈడీ, విజిలెన్స్ అంటూ వస్తారా అని నిలదీశారు. పొంగులేటి ఇంటిపై ఈడీ దాడులకు సంబంధించి వాళ్లు మాట్లాడారు.. వీళ్లు మాట్లాడారు ఎందుకు అని ప్రశ్నించారు. కోహినూర్ హోటల్ లో అదానీ కాళ్లు మొక్కి ఏం కాకుండా పొంగులేటి బతిమిలాడుకున్నాడని వ్యాఖ్యానించారు. అమృత్ టెండర్లను సీఎం తన బావమరిదికి ఇచ్చిన విషయంలో కేంద్రం సంస్థలు ఎందుకు విచారణ జరపటం లేదు.. సీవీసీ ఏం చేస్తోందని ప్రశ్నించారు. మేఘా సంస్థ చేసిన పనికి దేశమంతా బ్లాక్ లిస్ట్ లో పెట్టాలని అన్నారు. పొంగులేటి అరెస్ట్ అవుతాడంటూ అందరి జాతకాలు చెబుతున్నాడు. నువ్వు ఎప్పుడు జైలుకు వెళ్తావో చూసుకో అని కేటీఆర్ సెటైర్ వేశారు. నీ కంపెనీకి కనీసం ఆఫీస్ ఆఫ్ బెన్ ఫిట్ అని కూడా పట్టించుకోకుండా ఏ విధంగా పనులు కట్టబెడతారని ప్రశ్నించారు. గోదావరి నీళ్లను హైదరాబాద్ కు తెచ్చేందుకు రూ. 11 వందల కోట్లతో అయిపోయే దానికి రూ. 5500 కోట్ల భారీ స్కాం చేయబోతున్నారని ఆరోపించారు. ఎన్నికలప్పుడు మాట్లాడటం కాదని.. ఆర్ఆర్ ట్యాక్స్ అన్నారు కదా.. చర్యలు ఎందుకు తీసుకోవడం లేదని ప్రధాని మోదీని కేటీఆర్ ప్రశ్నించారు. ఇక్కడ నిరాటకంగా ఆర్ ఆర్ ట్యాక్స్ తో పాటు బిల్డర్ల నుంచి గజానికి వంద వసూలు చేస్తున్నారని తెలిపారు. అయినా కేంద్రం ఎందుకు పట్టించుకోవటం లేదని ప్రశ్నించారు. ఇంత అరాచకంగా కుంభకోణాలకు పాల్పడుతుంటే ఏం చేస్తున్నారని నిలదీశారు. సుంకిశాల ప్రమాదానికి సంబంధించిన కమిటీ రిపోర్ట్ ను బయట పెట్టటంతో ఇప్పుడు ఆ కమిటీ రిపోర్ట్ ను రేవంత్ రెడ్డి తారుమారు చేసిన చేస్తారని ఆరోపించారు. వెంటనే ఆ రిపోర్ట్ ను బయటపెట్టాలని అన్నారు. లేదంటే ఆ కమిటీ రిపోర్ట్ ను ఏదో చేస్తారని అనుమానం వ్యక్తం చేశారు. కొడంగల్ లిఫ్ట్ ఇరిగేషన్ పనులు మేఘా ఇంజనీరింగ్ సంస్థకు ఇచ్చేందుకు ప్రయత్నిస్తుంటే అధికారులు ఏం చేస్తున్నారని ప్రశ్నించారు. ఎన్నికల్లో ప్రయోజనం కోసం మేడిగడ్డలో ఓ పర్రెను పట్టుకొని లక్ష కోట్ల కుంభకోణం అన్నారని కేటీఆర్ మండిపడ్డారు. కేసీఆర్‌ను బద్నాం చేసేందుకు మేడిగడ్డ పర్రె విషయంలో ఈ అరాచక శక్తులే ఏదో కుట్ర చేశారని తన అనుమానం అని అన్నారు. మేడిగడ్డ వద్ద ఇప్పటికీ రిపేర్లు చేయకుండా అది కొట్టుకుపోవాలనే చూస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ గొట్టంగాళ్లకు భయపడేవాడు ఎవడు లేడు. వీళ్ల అక్రమసంబంధం బయటపెడుతాం. అన్ని ఒక్కటే రోజు బయటపెడితే ఇవాళే దీపావళి పండుగ అయిపోతది. ఇంకా రాయదుర్గంలో 84 ఎకరాలు, ఐవీఆర్సీఎల్ కంపెనీ వ్యవహారాలు.. ఒక్కొకటిగా వీళ్ళ బట్టలు అన్ని విప్పి నగ్నంగా నిలబెట్టే బాధ్యత మా పార్టీది అని కేటీఆర్ స్పష్టం చేశారు.

# ఫార్ములా ఈ కార్ రేసింగ్ వ్యవహారం : అక్రమాలపై కూపీ లాగుతున్న ఎసిబి

హైదరాబాద్,నవంబర్ 6 ప్రజావినికిడి :
ఫార్ములా ఈ కార్ రేసింగ్ వ్యవహారంలో ఏసీబీ దూకుడు పెంచింది. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో నిర్వహించిన ఫార్ములా-ఈ రేసింగ్ అక్రమాలపై ఏసీబీ ఇప్పటికే విచారణ చేపట్టింది. ఈ కేసులో రెగ్యులర్ ఎంక్వయిరీని మొదలుపెట్టింది. అక్రమాలు ఎలా జరిగాయి అనేదానిపై ఏసీబీ విచారణ జరుపనుంది. రెండు రోజుల్లో కేసు నమోదు చేసి నోటీసులు ఇచ్చి విచారించే అవకాశం ఉంది. ఫార్ములా-ఈ రేసింగ్ సంబంధించి రూ.55 కోట్లు విదేశీ సంస్థలకు చెల్లించినట్లు ఏసీబీ గుర్తించింది. మునిసిపల్ శాఖ వద్ద ఉన్న రికార్డుల ఆధారంగా ఆయా విదేశీ సంస్థలు, ప్రతినిధులకు ఏసీబీ అధికారులు నోటీసులు జారీ చేయనున్నారు. రేస్ నిర్వహణలో కీలకంగా వ్యవహరించిన గత ప్రభుత్వ పెద్దలకు కూడా నోటీసులు పంపించే అవకాశాలు ఉన్నట్లు తెలుస్తోంది. గత ప్రభుత్వ హయాంలో నిర్వహించిన ఫార్ములా ఈ రేస్‌లో చోటుచేసుకున్నఅక్రమాలపై విచారణకు అవినీతి నిరోధక శాఖకు ప్రభుత్వం అనుమతిచ్చిన విషయం తెలిసిందే. ఈ రేస్‌లో రూ.55 కోట్లు అక్రమాలు జరిగినట్లు గుర్తించిన మున్సిపల్ శాఖ ఏసీబీకి ఫిర్యాదు చేసింది. న్యాయపరమైన అంశాలను పరిశీలించిన తర్వాత వచ్చే వారం నుంచి కేసుతో సంబంధం ఉన్నవారందరికీ విడివిడిగా నోటీసులు ఇచ్చి, విచారించి స్టేట్‌మెంట్లు రికార్డు చేయనున్నారు. 2023 ఫిబ్రవరి 11న హైదరాబాద్‌లో హుస్సేన్‌సాగర్ చుట్టూ ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన 2.8 కి.మీ. ట్రాక్‌లో మొదటి ఫార్ములా-ఈ కార్ల పోటీ జరిగింది. దేశ, విదేశాల నుంచి పెద్ద సంఖ్యలో అభిమానులు హాజరయ్యారు. ఇది విజయవంతం కావడంతో 2024 ఫిబ్రవరి 10న రెండోసారి అక్టోబరులో ఒప్పందం కుదుర్చుకుంది. ఇందుకోసం ఎంఏయూడీ రూ.55 కోట్లు చెల్లించింది. మరోవైపు కాంగ్రెస్ ప్రభుత్వం ఫార్ములా ఈ రేస్ నిర్వహణలో అక్రమాలు జరిగినట్లు గుర్తించింది. ఆర్థిక శాఖ, ఇతర విభాగాల నుంచి ముందస్తు అనుమతులు లేకుండానే విదేశీ సంస్థలకు రూ.55 కోట్లు చెల్లించినట్లుగా తేల్చింది. ఈ రేసింగ్‌లో జరిగిన అక్రమాలపై విచారణకు అనుమతి కోరుతూ ప్రభుత్వానికి ఏసీబీ లేఖ రాసింది. దీనిని పరిశీలించిన అనంతరం కేసు నమోదు చేసి విచారణ చేపట్టేందుకు అనుమతిస్తూ ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది.

## మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ కు వినతి పత్రం..



ప్రజావినికిడి, (కుత్బుల్లాపూర్):
ప్రజా సమస్యల పరిష్కారంతోపాటు నియోజకవర్గంలోని కాలనీల అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలంగౌడ్అన్నారు. గాజులరామారంలోని ఆదర్శనగర్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు బుధవారం మాజీ ఎమ్మెల్యే శ్రీశైలం గౌడ్ ని తన నివాసం వద్ద మర్యాదపూర్వకంగా కలిసి కాలనీలో నెలకొన్న సమస్యలపై వినతి పత్రం అందజేశారు. ఆదర్శనగర్ కాలనీలో డ్రైనేజీ అలాగే సీసీ రోడ్లు,వీధిదీపాల తో పాటు ఇతర సమస్యలను మాజీ ఎమ్మెల్యే కి కాలనీ సభ్యులు వివరించారు. సానుకూలంగా స్పందించిన మాజీ ఎమ్మెల్యే శ్రీశైలం గౌడ్ ఆయా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని,సంబంధిత అధికారులతో మాట్లాడి సత్వర చర్యలు తీసుకుంటామని అన్నారు.ఈ కార్యక్రమంలో సిహెచ్ బుచ్చిరెడ్డి కాలనీ సంక్షేమ సంఘం సభ్యులు శ్రీకాంత్ రెడ్డి, శివశంకర్,దయాకర్, కృష్ణ,బాపి రెడ్డి, గోపాల్,యాదిరెడ్డి, విజయభాస్కర్, మల్లారెడ్డి, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## ఆటో డ్రైవర్లకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలి..


### రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన 12 వేల హామీని అమలు చేయాలి.

### సిఐటియు కుత్బుల్లాపూర్ మండల కార్యదర్శి కీలుకాని లక్ష్మణ్..



ప్రజావినికిడి,(కుత్బుల్లాపూర్):
గాజులరామారం చౌరస్తా ఈఎస్ఐ హాస్పటల్ దగ్గర ఆటో డ్రైవర్ లు తెలంగాణ ఆటో డ్రైవర్స్ యూనియన్ సిఐటియు జెండాను ఏర్పాటు ముఖ్యఅతిథిగా సిఐటియు కుత్బుల్లాపూర్ మండల కన్వీనర్ కీలుకాని లక్ష్మణ్ పాల్గొని జండా ఆవిష్కరణ చేయడం జరిగింది.ఈ సందర్భంగా మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్రంలో ఆటో డ్రైవర్ల జీవనం మరి దుర్భరంగా మారుతుందని రాష్ట్ర ప్రభుత్వం మహిళలకు బస్సులలో ఉచిత ప్రయాణం సందర్భంగా రాష్ట్రంలో ఉన్న ఆటో డ్రైవర్లకు సంవత్సరానికి 12,000 ఇస్తామన్న వాగ్దానం ఇప్పటివరకు కార్యరూపం దాల్చలేదని ఇంకో పక్కన నో పార్కింగ్ సిగ్నల్ జంపింగ్ పేరుతోటి వేళల్లో చలాన్లు వస్తున్నాయని నగరంలో చాలా ప్రాంతాల్లో ఆటో స్టాండ్లు రోడ్డు వెడల్పు లలో పోతున్నాయని ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయడంలో అధికారులు విఫలం అవుతున్నారని ఆటో కార్మికులకు 10 లక్షల బీమా సౌకర్యం కల్పించాలని ఆటో కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేసి హెల్త్ కార్డులు మంజూరు చేయాలని అన్నారు.ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు అంజయ్య ఆటో యూనియన్ నాయకులు ఖలీల్ సద్దాం,వినయ్, అస్లాం,సిరాజ్, గోపాల్,సదానంద గౌడ్,తదితరులు పాల్గొన్నారు.

## వివాహ వేడుకల్లో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి..



ప్రజావినికిడి, (కుత్బుల్లాపూర్):
కుత్బుల్లాపూర్ నియోజకవర్గం సాక్షి పేపర్ ఇంచార్జ్ రంగు వెంకటేష్ గౌడ్ కుమార్తె వివాహంలో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించిన నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి ఈ కార్యక్రమంలో 125 డివిజన్ అధ్యక్షులు ఎండీ లాయక్,కొంపల్లి మున్సిపాలిటీ అధ్యక్షులు బైరి ప్రశాంత్ గౌడ్,గఫ్ఫార్ తదితరులు పాల్గొన్నారు.

## జగద్గిరిగుట్ట డివిజన్ బిఆర్ఎస్ అధ్యక్షులు రుద్ర అశోక్ ను పరామర్శించిన ఎమ్మెల్యే కెపి.వివేకానంద్..



ప్రజావినికిడి,(కుత్బుల్లాపూర్):
ఇటీవల అనారోగ్యంతో కాలుకు శస్త్ర చికిత్స చేయించుకున్న జగద్గిరిగుట్ట డివిజన్ బిఆర్ఎస్ అధ్యక్షులు రుద్రా అశోక్ ను జగద్గిరి గుట్ట దేవమ్మ బస్తీలోని ఆయన నివాసంలో ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ పరామర్శించి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ మాట్లాడుతూ,నిత్యం ప్రజల్లో ఉంటూ ప్రజా సమస్యలను ఎప్పటికప్పుడు తెలియజేస్తూ సమస్యల పరిష్కారానికి కృషి చేసే డివిజన్ అధ్యక్షులు రుద్ర అశోక్ పూర్తి శక్తితో త్వరగా కోలుకోవాలన్నారు. డివిజన్ అధ్యక్షులు రుద్ర అశోక్ ను పరామర్శించిన వారిలో నియోజకవర్గ నాయకులు,స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## కులగణన కార్యక్రమాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్..



ప్రజావినికిడి,(షాద్ నగర్):
సామాజిక,ఆర్థిక,విద్య, ఉపాధి,రాజకీయ మరియు కుల సర్వే( సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే ) కార్యక్రమాన్ని షాద్ నగర్ మున్సిపాలిటీ పరిధిలోని ఫరూఖ్ నగర్ లో ప్రారంభించిన షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ మున్సిపల్ చైర్మన్ నరేందర్,మున్సిపల్ కమిషనర్ వెంకన్న, నియోజకవర్గ స్పెషల్ ఆఫీసర్ రామారావు, మున్సిపాలిటీ పరిధిలోని కౌన్సిలర్లు,పట్టణ ప్రజలు,కాంగ్రెస్ నాయకులు ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది.

# దేదిప్యమానంగా కొనసాగుతున్న కోటి దీపోత్సవం..

### ఆకట్టుకున్న కళా జాగృతి ఫౌండేషన్ కళాకారుల నృత్యాలు..

### ఫౌండేషన్ చైర్మన్ పద్మా వెంకటేశ్ ను ఘనంగా సత్కరించిన దైవజ్ఞ శర్మ...





ప్రజావినికిడి,(కుత్బుల్లాపూర్):
గాజులరామారంలో గత నాలుగు రోజులుగా భక్తి శ్రద్ధలతో అంగరంగ వైభవంగా కొనసాగుతున్న కోటి దీపోత్సవ కార్యక్రమాలు. గాజులరామారంలో ఇంత గొప్పగా వేలాదిమంది భక్తుల నడుమ హరిహర నామ స్మరణ చేస్తూ దీపాలను వెలిగిస్తుంటే సభా ప్రాంగణమంతా మరో కైలాసాన్ని పరితపిస్తుందని సరస్వతి ఉపాసకులు దైవజ్ఞ శర్మ అన్నారు,నకులేశ్వరి దేవి సిద్ధిపీఠం ఆధ్వర్యంలో కొనసాగుతున్న ఈ మహత్తర కార్యక్రమాన్ని ఇంత గొప్పగా నిర్వహిస్తున్న ఫౌండర్ చైర్మన్ నందుస్వామి, అఖిలేశ్వర్ స్వామి, శివారెడ్డి లను పేరుపేరునా కొనియాడారు.ఈ సందర్భంగా అతిథిగా పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ నాయకులు కవి గాయకులు దరువు అంజన్న మాట్లాడుతూ,కోటి దీపోత్సవంలో భాగంగా బుధవారం రోజు నిర్వహిస్తున్న సంస్కృతి కార్యక్రమాలు కనులవిందుగా ప్రేక్షకులను ఆకట్టుకుంటున్నాయని నాలుగవ రోజు కళా జాగృతి ఫౌండేషన్ వారు నిర్వహించిన సంస్కృతి కార్యక్రమాలు మంత్రముగ్ధుల్ని చేశాయని,ఆ చిన్నారులను వెనుక నుండి ప్రోత్సహిస్తున్న చైర్మన్ పద్మా వెంకటేష్ లను అలాగే కళాకారులను కొనియాడారు.తరువాత చిన్నారులకు శాలువాలు కప్పి జ్ఞాపికలు ఇచ్చి సత్కరించారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న ద్వారకా నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు సేకరించిన కొంత మొత్తాన్ని నకులేశ్వరి సిద్ధిపీఠం వారికి అందించారు.

# పోలీసులకు చిక్కిన ఎలక్ట్రిక్ వైర్ల దొంగలు

### రూ.12.50 లక్షల నగదు,రెండు మినీ ట్రక్కులు,ఒక బైక్ స్వాధీనం..

### షాద్ నగర్ ఏసీపీ ఎన్.సి.హెచ్.రంగస్వామి వెల్లడి..

### షాద్ నగర్ లో పోలీసుల మీడియా సమావేశం..



ప్రజావినికిడి,(షాద్ నగర్):
రంగారెడ్డి మహబూబ్ నగర్ జిల్లాల లోని సైబరాబాద్, రాచకొండ,మహబూబ్ నగర్ ప్రాంతాల పోలీసుల పరిధిలో రియల్ వెంచర్లలో ఉన్న అల్యూమినియం వైర్లు,ఎలక్ట్రిక్ వైర్లు, ఇతర ఇనుప సామాగ్రిని అత్యంత చాకచక్యంగా దొంగిలించి వాటిని వాహనాల ద్వారా తరలించి సొమ్ము చేసుకునే దొంగల ముఠాను రంగారెడ్డి జిల్లా షాద్ గర్ పోలీసులుచాకచక్యంగా పట్టుకున్నారు. బుధవారం షాద్ నగర్ పట్టణ పోలీస్ స్టేషన్లో స్థానిక అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ (ఏసీపీ) సి.హెచ్. రంగస్వామి మీడియా సమావేశంలో ఈ చోరీలకు సంబంధించిన వివరాలను వెల్లడించారు. పోలీసుల కథనం ప్రకారం.. రంగారెడ్డి జిల్లా పాల్మాకులకు చెందిన కట్టా శ్రీనివాస్ (37),అతని బంధువు, పెద్ద తుప్పకు చెందిన కాకునూరి శ్రీకాంత్ (32),మహేశ్వరం మండలం నల్లచెరువు తండాకు చెందిన ఆటో డ్రైవర్ బానోత్ రాజు (35),ఉత్తర ప్రదేశ్ కు చెందిన వలస కార్మికుడు దిలావర్ (23) నలుగురు ఒక ముఠాగా ఏర్పడి వెంచర్లలో ఉన్న విద్యుత్ వైర్లు,ఇనుప సామాగ్రిని దొంగిలించి, వాటిని అమ్మి సొమ్ము చేసుకుంటున్న ఈ నలుగురిని అనుమానాస్పద స్థితిలో స్థానిక పోలీసులు అదుపులోకి తీసుకొని విచారించినట్లు తెలిపారు.వీరి వద్ద రూ.12.50 లక్షల నగదు,రెండు మినీ ట్రక్కులు,నాలుగు సెల్ఫోన్లు, క హీరో హొండా ఫ్యాషన్ బైక్లను స్వాధీనం చేసుకున్నట్లు స్పష్టం చేశారు.ఇప్పటికే ఈ నలుగురిపై సైబరాబాద్, మహబూబ్ నగర్, రాచకొండ కమిషనరేట్ల పరిధిలో గత ఏడాదిన్నర కాలంగా 17 కేసులు నమోదైనట్లు ఏసీపీ రంగస్వామి వెల్లడించారు.షాద్ నగర్,తలకొండపల్లి, కడ్తాల్,నందిగామ, శంషాబాద్,జడ్చర్ల టౌన్,మహేశ్వరం, కందుకూరు,మంచాల ప్రాంతాల్లో చోరీలకు పాల్పడినట్లు స్పష్టం చేశారు.ఆయా పోలీస్ స్టేషన్లలో మొత్తం 17 కేసులు ఈ నలుగురిపై ఉన్నట్లు వివరించారు. నిరంతరం చోరీలకు పాల్పడుతున్న ఈ నలుగురిపై పీడీ యాక్టు పెట్టే విధంగా ఉన్నతాధికారులకు సిఫార్సు చేయనున్నట్లు ఏసీపీ తెలిపారు.నిందితుల్లో ప్రధాన ముద్దాయి కట్ట శ్రీనివాస్ మొదట వెంచర్లలో రిక్కీ నిర్వహిస్తాడని,ఆ తర్వాత అతని బంధువు కాకునూరి శ్రీకాంత్,బానోత్ రాజులకు మినీ ట్రక్కులు ఉండడంతో వాటిని ఉపయోగించి వెంచర్లలో దిలావర్ ద్వారా వైర్లను కత్తిరించి వాటిని నలుగురు తరలించి సొమ్ము చేసుకుంటారని తెలిపారు.తరచూ జరుగుతున్న ఈ సంఘటనలపై ఫిర్యాదులు అందడంతో సైబరాబాద్ కమిషనర్ అవినాశ్ మహంతి, శంషాబాద్ డీసీపీ





రాజేష్,షాద్ నగర్ ఏసీపీ రంగస్వామి పర్యవేక్షణలో శంషాబాద్ సీసీఎస్ సీఐ పవన్ బృందం. ఎస్ఐ అవినాశ్, కానిస్టేబుళ్లు మహేందర్ కుమార్, నవీన్,సంజీవ,షాద్ నగర్ సీఐ పి.విజయ్ కుమార్,డి. వెంకటేశ్వర్లు.క్రైమ్ బృందం కేసు విచారణాధికారి ఎస్సై శరత్ కుమార్, కానిస్టేబుళ్లు మోహన్ కర్ణాకర్,జాకీర్,రాజు, రఫీలు కేసు చేధనలో పాల్గొన్నట్లు ఏసీపీ తెలిపారు.వీరికి కమిషర్ అవినాశ్ మహంతి ద్వారా రివార్డు ఇవ్వడం జరుగుతుందని తెలిపారు.

# అసమానతలను అరికట్టడానికే సమగ్ర సర్వే..

### షాద్ నగర్ ఎమ్మెల్యే “వీర్లపల్లి శంకర్” జనాభా ప్రతిపాదికన అందరికీ సమాన హక్కు..

### లింగారెడ్డి గూడలో ఇంటింటి సర్వే ను ప్రారంభించిన ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్..

### హాజరైన జిల్లా పరిషత్ సీఈవో కృష్ణారెడ్డి

### సమగ్ర సర్వేలో పాల్గొన్న ప్రత్యేక అధికారి,ఎంపీడీవో, ఎంఆర్ఓ, ఎంఈఓలు..





ప్రజావినికిడి,(షాద్ నగర్):
సమాజంలో మనుషుల మధ్య అసమానతలను తొలగించి అందరికీ సమానంగా సామాజిక రాజకీయ ఆర్థిక విద్య ఉపాధి లక్ష్యంగా కుల గణన ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతుందని షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. బుధవారం ఫరూక్ నగర్ మండలం లింగారెడ్డిగూడెం గ్రామంలో జరిగిన కులగనన సమగ్ర ఇంటింటి సర్వే కార్యక్రమాన్ని ఎమ్మెల్యే శంకర్ ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి రంగారెడ్డి జిల్లా పరిషత్ సీఈఓ కృష్ణారెడ్డి, మండల ప్రత్యేక అధికారి,మండల ఎంపీడీవో,విద్యాశాఖ, ఎమ్మార్వో తదితరులు హాజరయ్యారు.ఈ సందర్భంగా గ్రామానికి విచ్చేసిన ఎమ్మెల్యే తదితర అధికారులను స్థానిక మహిళలు మంగళహారతులతో ఘనంగా వీర తిలకం దిద్ది స్వాగతం పలికారు.మండల పార్టీ అధ్యక్షుడు చల్లా శ్రీకాంత్ రెడ్డి,గ్రామ యువనేత లింగారెడ్డిగూడెం అశోక్ తదితరుల ఆధ్వర్యంలో ఘనంగా సభను ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే శంకర్ మాట్లాడుతూ, ప్రభుత్వం సాహసోపేతమైన నిర్ణయం తీసుకొని కులగనన చేపట్టిందని వివరించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బిడ్డ అయినప్పటికీ సమాజంలో అన్ని కులాలకు అవకాశాలు అన్ని విధాల అందాలనే ఉద్దేశంతో రాహుల్ గాంధీ ఆదేశాల మేరకు పెద్ద ఎత్తున కులగలను కార్యక్రమాన్ని చేపట్టామని పేర్కొన్నారు. స్వాతంత్రం సిద్ధించి ఏళ్లు గడుస్తున్నప్పటికీ ఇంకా గ్రామాల్లో కుల వివక్ష ఇతర విషయాల్లో అసమానతలు పెచ్చు మీరిపోయాయని అన్నారు. కులాలపరంగా అతి తక్కువ జనాభా ఉన్నవారు కూడా రాజకీయంగా ఆర్థికంగా మెజార్టీ ఉన్న అన్ని కులాలను శాసిస్తున్నారని పేర్కొన్నారు. 119 కులాల్లో కేవలం అతి స్వల్పంగా ఉన్న కులాలు మనను పాలించడం దౌర్భాగ్యం అని అన్నారు. అందుకే ఎంతో సాహసోపేతమైన నిర్ణయం ద్వారా కులగనన జరుగుతుందని ఈ సందర్భంగా పేర్కొన్నారు.

#### ఇద్దరికీ ఎమ్మెల్యేలుగా అవకాశం ఇచ్చారు..

లింగారెడ్డి గూడా గ్రామం ఇద్దరికీ ఎమ్మెల్యేలుగా అయ్యే అవకాశం నియోజకవర్గ ప్రజలు కల్పించారని ఎమ్మెల్యే శంకర్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు.ఆ ఇద్దరు రాజకీయంగా వారి పరిస్థితి ఎలా ఉందో నియోజకవర్గ ప్రజలకు అందరికీ తెలుసని అన్నారు. ఆయన తర్వాత అయిన ఎమ్మెల్యేల ఆర్థిక పరిస్థితి ఎలా ఉందో గమనించాలని అన్నారు. రాజకీయాల్లో ఇలాంటి మంచివారికి అవకాశాలు అన్ని విధాల రాకపోవడానికి కారణాలు ఆర్థిక అసమానతలేనని ఎమ్మెల్యే సంచన వ్యాఖ్యలు చేశారు. రాజకీయ ఆర్థిక ఇతర విషయాల్లో అందరూ ఎందుకు సమానం కాలేకపోతున్నారని దీనిపై ప్రజలు ఆలోచించాల్సిన అవసరం ఉందన్నారు.

#### సరైన ప్రణాళిక అవసరం - జెడ్పీ సీఈఓ కృష్ణారెడ్డి

ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చట్టబద్ధంగా కులగనన కార్యక్రమాన్ని చేపట్టిందని దీనికి సరైన ప్రణాళిక కూడా ఎంతో అవసరమని రంగారెడ్డి జిల్లా సీఈవో కృష్ణారెడ్డి స్పష్టం చేశారు.కుటుంబాల పరంగా అన్ని విషయాలను సేకరిస్తారని ప్రజలు ఏదీ దాచుకోకుండా అన్ని విషయాలు వివరించాలని కోరారు. 78 ప్రశ్నావళి ఉంటుందని వాటికి సంబంధించి అన్ని వివరాలు అందులో పొందుపరచాలని కోరారు.సమగ్ర సర్వేపై అపోహలు ఉండకూడదని పేర్కొన్నారు.అపోహల వల్ల వాస్తవిక విషయాలు దాచిపెడితే భవిష్యత్తులో ఆ కుటుంబానికి రావలసిన సంక్షేమ అభివృద్ధి ఫలాలు రాకుండా నిలిచిపోతాయని అందుకే ఉన్న విషయాలు ఉన్నట్టు వివరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ నాయకులు చల్లా శ్రీకాంత్ రెడ్డి, రంగంపల్లి రమేష్ గౌడ్, లింగారెడ్డిగూడెం అశోక్,రంగంపల్లి సురేష్ గౌడ్,వట్టెల మల్లేష్ యాదవ్,గణేష్ యాదవ్,రమేష్ యాదవ్,చందు యాదవ్,హరికృష్ణ యాదవ్,దేవా, ధనంజయ,మహదేవ్, శీను,కుమార్,శేఖర్, సురేష్ గౌడ్,జంగయ్య, గోదా జంగయ్య, మంగలి మల్లేష్, లక్ష్మీకాంత్ రెడ్డి, మల్లేష్,శివకుమార్, చందు యాదవ్, తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# నేను మోనార్క్ ని ఎవరి మాట వినను..

- పొంగి పొర్లుతున్న డ్రైనేజీ గ్రామ కార్యదర్శికి కనిపించడం లేదా..?
- దోమలతో గ్రామ ప్రజలు రోగాల బారిన పడితే బాధ్యులు ఎవ్వరు..?
- తెలిసి తెలియక చిన్న పిల్లలు మ్యాన్ హెూల్లో పడితే ఎవరి బాధ్యత..
- చౌదరిగూడ గ్రామ కార్యదర్శి ఉన్నారా..
- అధికారులు స్పందించి వెంటనే సమస్యల పరిష్కారం చేయాలని గ్రామస్తులు విజ్ఞప్తి..









ప్రజావినికిడి,(శంషాబాద్):
పొంగి పొర్లుతున్న డ్రైనేజీ గ్రామ కార్యదర్శికి కనిపించడం లేదా...? అని స్థానిక గ్రామ ప్రజలు ప్రశ్నిస్తున్నారు. శంషాబాద్ మండలం చౌదరిగూడ గ్రామపంచాయతీలో డ్రైనేజీ వ్యవస్థ అస్తవ్యస్తంగా ఉందని గ్రామంలో డ్రైనేజీ పొంగిపొర్లుతున్న ఎవరు పట్టించుకోవడంలేదని స్థానిక గ్రామ ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. గ్రామ కార్యదర్శి కి ఈ డ్రైనేజ్ కంపు కనిపించడం లేదని స్థానిక ప్రజలు ప్రశ్నిస్తున్నారు. డ్రైనేజీ కారణంగా దోమల బెడదతో గ్రామ ప్రజలకు లేనిపోని రోగాలు వస్తే బాధ్యులు ఎవ్వరు అని గ్రామస్తులు ప్రశ్నిస్తున్నారు. డ్రైనేజ్ మ్యాన్ హెూల్స్ ఓపెన్ ఉండడంతో చిన్నపిల్లలు ఆడుకుంటూ మ్యాన్ హెూల్స్ లో పడితే బాధ్యులు ఎవ్వరు అని స్థానిక ప్రజలు ప్రశ్నిస్తున్నారు. గ్రామ కార్యదర్శి నిర్లక్ష్యంగా వ్యవరిస్తున్నారని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. గ్రామస్తులు డ్రైనేజ్ గురించి ఎన్నోసార్లు అధికారులకు గ్రామ సిబ్బందికి గ్రామ కార్యదర్శికి ఫిర్యాదు చేసిన పట్టించుకోవడం లేదని గ్రామస్తులు వాపోతున్నారు. అధికారుల వెంటనే జోక్యం చేసుకొని డ్రైనేజ్ సమస్యను పరిష్కారం చేయాలని గ్రామస్తులు కోరుతున్నారు.

# పంచదాయ వృత్తిదారులందని విశ్వబ్రాహ్మణ,విశ్వకర్మ కులస్తుల పరిగణించాలి..


ప్రజావినికిడి,(ఎల్బీనగర్):
విశ్వబ్రాహ్మణ విశ్వకర్మ సంఘం ఆధ్వర్యంలో నిరసనపంచదాయ వృత్తిదారులందని విశ్వబ్రాహ్మణ, విశ్వకర్మ కులస్తుల పరిగణించాలని బుధవారం నాడు రాష్ట్ర5 విశ్వబ్రాహ్మణులు ఏకమై ఎల్బీనగర్ నియోజకవర్గము ఆధ్వర్యంలో ఆచార్య కొత్తపల్లి జయశంకర్ సార్, శ్రీకాంత్ చారి, పూలే విగ్రహాల ఆత్మసాక్షిగా బీసీ కులగ ణన లో పంచదాయలను కులవృత్తులుగా చిత్రీకరిస్తూ విభజిస్తూ బీసీ కమిషన్ తీసుకున్న నిర్ణయాన్ని తప్పుపడుతూ పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమం చేపట్టడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మేము విశ్వకర్మ/ విశ్వబ్రాహ్మణుల ము మాత్రమే అని వివరిస్తూ మహనీయుల ప్రాంగణంలో నిరసన కార్యక్రమం చేపట్టి బీసీ కమిషన్ తుది జాబితా సవరణ చేపట్టాలని డిమాండ్ చేశారు. స్వర్ణకార వృత్తులు చేస్తున్న తమ సంఘీయులను విడివిడి కులాలుగా పరిగణించకుండా పంచదాయ వృత్తులు చేస్తున్న విశ్వబ్రాహ్మణ, ( విశ్వకర్మ ల)ను ఒకే కులస్తులుగా పరిగణించి, బీసీ కుల గణనలో ఎన్యూమరేట్ చేయాలని కోరారు. ఈ విషయంపై తగు మార్గదర్శకాలు విడుదల చేయాలని బీసీ ప్రత్యేక (డెడికేటెడ్) చైర్మన్ భూసాని వెంకటేశ్వరరావుకు విన్నపించామని అన్నారు. బిసి కుల గణనలో పాల్గొనే ఎన్యుమరేటర్లకు, తగిన మార్గదర్శకాలు చేస్తూ ఉత్తర్వులు జారీ చేయాలని కోరారు, కమ్మరము,వడ్రంగం, కంచరి,శిల్పి,స్వర్ణకార సాంప్రదాయ వృత్తులను చేస్తున్న వారందరూ విశ్వబ్రాహ్మణ,( విశ్వకర్మ)లే అని అన్నారు. విశ్వబ్రాహ్మణ, విశ్వకర్మ సంఘాలను గతంలో జరిగిన జనాభా గణనలో వృత్తులనే కులాలుగా భావించి ఎన్యుమరేషన్ చేయడం జరిగిందని అన్నారు. దానివలన తాము అన్ని రంగాలలో నిర్లక్ష్యం చేయబడి వెనుకబడి అభివృద్ధికి నోచుకోలేదని వరు తెలిపారు. ఎల్బీనగర్ నియోజకవర్గం అధ్యక్షులు ఆధ్వర్యంలో పర్వతం శ్రీనివాస చారి పిలుపుమేరకు ఎల్బీనగర్ నియోజకవర్గం ప్రధాన కార్యదర్శి ఆందోజు శ్రీనివాసచారి గౌరవాధ్యక్షులు రామాచారి, కోశాధికారి పోలోజు రమేష్ చారి,రాష్ట్ర ఉపాధ్యక్షులు నారోజు జగ్జీవన్ చారి, అందోజు సత్యంచారి, రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు పులిగిల్ల శ్రీనివాసచారి, జర్నల్ సెక్రెటరీ పెద్దకొలి మి బ్రహ్మచారి,రాపల్లి కృష్ణమాచారి,రాష్ట్ర నాయకులు లే ఎం కోజు యాదగిరి, అందోజు లక్ష్మణాచారి ఆందోజు దయానంద చారి,రాష్ట్ర కార్మిక సంక్షేమ సంఘం అధ్యక్షులునేల్లోజు సాల్వా చారి, బ్రహ్మచారి, వెంకటాచారి, ఆ బాణాల లింగాచారి, చెన్నోజు వెంకటాచారి, సింహాద్రి చారి,మొకు రోజు పరిపూర్ణ చారి, మల్లోజు శివప్రసాద్ చారి, మల్లూరు యుగేందర్, బాణాల మధుసూదనాచారి, వివిధ సంఘాల పెద్దలు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఈ కార్యక్రమంలో పాల్గొన్న ప్రతి ఒక్కరికి పేరు ధన్యవాదాలు తెలియజేశారు.



# రాజ్ పాకాల ఫాంహౌస్ కేసు... విచారణకు హాజరైన విజయ్ మద్దూరి

**మోకిల పోలీసుల ఎదుట విచారణకు హాజరైన విజయ్ మద్దూరి ఫాంహౌస్ కేసులో ఏ2 నిందితుడిగా ఉన్న విజయ్ పార్టీలో డ్రగ్స్ ఎక్కడి నుంచి వచ్చాయని ఆరా తీసిన పోలీసులు**

హైదరాబాద్,నవంబర్ 6 ప్రజావినికిడి :
బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ బావమరిది రాజ్ పాకాల ఫాంహౌస్ కేసులో సాఫ్ట్ వేర్ కంపెనీ సీఈవో విజయ్ మద్దూరి మోకిల పోలీసుల ఎదుట విచారణకు హాజరయ్యాడు. రాజ్ పాకాల ఫాంహౌస్ కేసులో పోలీసులు విజయ్ ని ఏ2 నిందితుడిగా చేర్చారు. దీంతో వివిధ అంశాలపై అతనిని విచారించారు. పార్టీలో డ్రగ్స్ ఎక్కడి నుంచి వచ్చాయి? ఎవరు సరఫరా చేశారు? అనే



కోణంలో విచారణ సాగింది. ఇంతకుముందు, రాజ్ పాకాల కూడా పోలీసుల ఎదుట విచారణకు హాజరయ్యాడు. రంగారెడ్డి జిల్లా ఎక్సైజ్ పోలీస్ స్టేషన్ ఎదుట తన న్యాయవాదితో కలిసి రాజ్ పాకాల విచారణకు హాజరయ్యాడు. మద్యం కొనుగోలు, దానిని ఫాంహౌస్‌కు తీసుకు రావడం, మద్యం ఎక్కడి నుంచి సరఫరా అయింది... ఇలా పలు అంశాలపై రాజ్ పాకాల నుంచి సమాధానాలు రాబట్టారు.

# షాద్ నగర్ మున్సిపాలిటీ లోని 14వ వార్డ్ లో భవాని మాత గుడి నిర్మాణం..

**స్లాబ్ నిర్మాణ పూజ కార్యక్రమాని కి ముఖ్య అతిథి గా హాజరైన ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి..**

**గుడి నిర్మాణానికి నా వంతు సహాయ సహకారం ఉంటుంది.. ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి..**

ప్రజావినికిడి,(షాద్ నగర్):
షాద్ నగర్ పట్టణ మున్సిపాలిటీ పరిధిలోని 14వ వార్డులో నిర్మిస్తున్న భవాని మాత నూతన గుడి నిర్మాణానికి సంబంధించి బుధవారం రోజు స్లాబ్ నిర్మాణ పూజా కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి విచ్చేసిన ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి స్లాబ్ నిర్మాణం కార్యక్రమంలో పాల్గొని గుడి నిర్మాణ కార్యక్రమానికి తన వంతు సహాయ సహకారాలు ఎల్లప్పుడూ, ఉంటాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ నరేందర్,కౌన్సిలర్స్ బచ్చలి నర్సింహా,పిల్లి శారద శేఖర్,మానసయాదగిరి కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.





# సమగ్ర కుటుంబ సర్వే కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి..

ప్రజావినికిడి,(ఎల్బీనగర్):
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సమగ్ర కుటుంబ సర్వే(కులగణన)నిర్వహణ కార్యక్రమంలో భాగంగా బుధవారం రోజు గడ్డిఅన్నారం డివిజన్ పరిధిలోని కోదండరాం నగర్ కాలనీ సీసాలబస్తి నందు నిర్వహించిన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎల్బీనగర్ శాసనసభ్యుడు సుధీర్ రెడ్డి. ఈ కార్యక్రమంలో జోనల్ కమిషనర్ హేమంత్ కేశవ్ పాటిల్,ఉప కమిషనర్ సుజాత,కార్పొరేటర్ బద్దం ప్రేమ్ మహేశ్వర్ రెడ్డి,మాజీ కార్పొరేటర్ భవాని ప్రవీణ్ కుమార్,బిచేనేపల్లి వెంకటేశ్వరరావు,రమేష్ ముదిరాజ్,శ్రీశైలం యాదవ్,యాదాశంకర్,బైర శంకర్,విజయలక్ష్మి,వాణి,రాము,వీక్కీకిరణ్ పలువురు నాయకులు,మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# ఆర్టీసీ కార్మికుల పెండింగ్ సమస్యలు పరిష్కరించాలి..

## థామస్ రెడ్డి..

ప్రజావినికిడి,(అంబర్ పేట్):
తెలంగాణ ఆర్టీసీ కార్మికుల పెండింగ్ సమస్యలు పరిష్కరించాలని తెలంగాణ ఆర్టీసీ మజ్దూర్ యూనియన్ జనరల్ సెక్రటరీ, జేఏసి వైస్ చైర్మన్ థామస్ రెడ్డి మరం రెడ్డి అన్నారు. అంబర్ పేటలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ ఎన్నికల మేనిఫెస్టోలో పెట్టిన విధంగా కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 11 మాసాలైనా హామీలు అమలు చేయక పోవడం విడ్డూరంగా ఉందన్నారు. ఇప్పటి వరకు కార్మికుల సమస్యల పరిస్కారం కోసం నల్లబ్యాడ్జీలతో నిరసన ప్రదర్శనలు, సామూహిక నిరాహార దీక్షలు చేసినా ప్రభుత్వం నుండి ఎటువంటి స్పందన రాకపోవడంతో దశల వారిగా ఉద్యమాలకు శ్రీకారం చుట్టినట్టు వెల్లడించారు. రాష్ట్రంలో ఉన్న అన్ని జిల్లాల కలెక్టర్లకు వినతిపత్రాలు సమర్పించామని తెలిపారు. ఆర్టీసీ ఉద్యోగులను ప్రభుత్వంలో విలీనం చేయడం,ట్రేడ్ యూనియన్లను పునరుద్ధరించడం, 2021వేతన సవరణ చేయడం,ప్రైవేటు బస్సులు రద్దు చేస్తూ ఆర్టీసీ కొత్త బస్సులు కొనుగోలు చేసి కొత్త నియామకాలు చేపట్టాలని స్పష్టం చేశారు. మహాలక్ష్మి పథకానికి సంబంధించి ప్రతి నెల 350కోట్లు విడుదల చేయడం తదితర డిమాండ్లను పరిష్కరించాలని కోరారు. తమ డిమాండ్లపై రాష్ట్ర ప్రభుత్వం దిగిరాక పోతే సచివాలయం ముట్టడితో పాటు ఉద్యమాన్ని మరింత ఉదృతం చేస్తామని హెచ్చరించారు.



# దేవతల విగ్రహాలను ధ్వంసం చేసిన వారిని కఠినంగా శిక్షించాలి..

**హిందువుల మనోభావాలు దెబ్బతీసే కుట్ర జరుగుతుందా...**

**మరోసారి ఇలా జరగకుండా కఠిన చర్యలు తీసుకోవాలి..**

**కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు తాళ్ల శ్రీనివాస్ గౌడ్..**

ప్రజావినికిడి,(శంషాబాద్):
దేవతల విగ్రహాలను ధ్వంసం చేసిన వారిని కఠినంగా శిక్షించాలని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు తాళ్ల శ్రీనివాస్ గౌడ్ అన్నారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ, శంషాబాద్ మండలం ఎయిర్ పోర్ట్ కాలనీలో నవగ్రహ విగ్రహాలు ధ్వంసం చేసిన నిందితులను వెంటనే గుర్తించి నిందితులపై కఠిన శిక్షలు వేయాలని ఆయన అన్నారు. హిందూ దేవాలయాలపై దాడులు జరుగుతున్న దాడులు దురదృష్టకరం దేవాలయాలపై విగ్రహాల ధ్వంసం మళ్లీ జరగకుండా చూడాలని ఆయన కోరారు. హిందువుల మనోభావాలు దెబ్బ తీయడానికి కావాలని కొందరు కుట్ర చేస్తున్నారని ఆయన అన్నారు. మరొకసారి ఇలాంటి ఘటనలు జరగకుండా కఠినమైన చర్యలు తీసుకోవాలని నిందితులను వెంటనే పట్టుకొని కఠినంగా శిక్షించాలని ఆయన కోరారు.



Printed , Published and Owned by Marepally Ashok , Printed at Dilip Offset Printers, H.NO. 4-110, Durga Nagar, Dilsukhnagar, Hyderabad , Ranga Reddy District - 500060 and Published from H. No 18-353/1,Vijaya Nagar Colony, Hajipally Road, Farooq Nagar, Ranga Reddy District — 509216 Telangana State.
Editor : Marepally Ashok, RNI.No :TELTEL/2023/85745. E mail id : ashok.laghs123@gmail.com. Cell. No: 8978701613

# యంగ్ నందమూరి స్పెషల్ పోస్టర్ విడుదల

## పుట్టిన రోజు సందర్భంగా విడుదల చేసిన డైరెక్టర్

లెజెండరీ నటుడు ఎన్టీఆర్ ముని మనవడు, హరికృష్ణ మనవడు, దివంగత జానకిరామ్ తనయుడు యంగ్ చాప్ నందమూరి తారక రామారావు నటుడిగా గ్రాండ్ ఎంట్రీ ఇవ్వనున్న విషయం తెలిసిందే. డైరెక్టర్ వైవిఎస్ చౌదరి రచన, దర్శకత్వం వహిస్తున్న ఈ మూవీ ఫస్ట్ లుక్‌ని దీపావళి కానుకగా విడుదల చేసిన విషయం తెలిసిందే. యంగ్ చాప్ నందమూరి తారక రామారావు పుట్టిన రోజు కావడంతో డైరెక్టర్ వైవిఎస్ చౌదరి స్పెషల్ పోస్టర్ తో పాటు స్పెషల్ మెసేజ్ ని తన సోషల్ మీడియా ఖాతా ద్వారా షేర్ చేశారు. డైనమిక్ డైరెక్టర్ వైవిఎస్ చౌదరి రచన, దర్శకత్వం వహిస్తున్న ఈ ఎక్సయిటింగ్ ప్రాజెక్ట్‌ని 'న్యూ టాలెంట్ రోర్స్ ఏ' బ్యానర్‌పై యలమంచిలి గీత నిర్మించనున్నారు. తాజాగా రిలీజ్ చేసిన పోస్టర్ లోస్టైలిష్ లుక్‌లో ఎన్టీయార్ ఆకట్టుకుంటున్నాడు. అందరికీ నమస్కారం, 'అడవి రాముడు' సినిమాలో విశ్వవిఖ్యాత 'ఎన్.టి.ఆర్.'గారి పాత్ర.. అడవికి తిరిగి రాక సందర్భంగా.. 'ఎన్నాళ్లకెన్నాళ్లకెన్నాళ్లకు.. ఎన్నెల్లు తిరిగొచ్చే మాకళ్ళకు..' అని పాడుకుంటూ గూడెం ప్రజానీకం సంబరాలు చేసుకున్న చందాన.. డైనమిక్ డైరెక్టర్ 'వై.వి.ఎస్.చౌదరి'గారి దర్శకత్వంలో మా 'న్యూ టాలెంట్ రోర్స్ ఏ ' సంస్థ.. విశ్వవిఖ్యాత 'ఎన్.టి.ఆర్.' గారి ముని మనవడు 'నందమూరి తారక రామారావు'ని కథానాయకుడిగా పరిచయం చేస్తూ.. ఇటీవల విడుదల చేసిన 'షో రీల్'కు.. ప్రపంచవ్యాప్తంగా ఉన్న 'తెలుగు' సినిమా ప్రేక్షకులు మరియూ 'నందమూరి' వంశ వీరాభిమానులు, ఇతర 'తెలుగు' కథానాయకుల అభిమానులందరూ 'బ్రహ్మరథం' పట్టారు. అంతేకాకుండా.. 'నందమూరి' కుటుంబానికి సంబంధించిన 'ప్రతి ఒక్కరూ' వ్యక్తిగతంగానూ.. మరియూ శ్రీమతి 'నారా భువనేశ్వరి' గారు, 'కళ్యాణ్ రామ్' గారు, 'నందమూరి తారక రామారావు' గార్లు.. సోషల్ మీడియా ద్వారా.. ఇంకా అనేకమంది సినీ, రాజకీయ, వ్యాపార మరియూ ఇతర రంగాల ప్రముఖులెందరో.. మా 'నందమూరి తారకరామారావు' (ఎన్.టి.ఆర్.)ని ఆశీర్వదిస్తూ, అభినందిస్తూ తమ శుభాకాంక్షలను తెలియజేశారు. మా కథానాయకుడైన 'నందమూరి తారక రామారావు'కి ఇంతటి అత్యద్భుతమైన స్పందన మరియూ ప్రశంసలు అందుతున్న సందర్భంలో.. మా 'న్యూ టాలెంట్ రోర్స్ ఏ' సంస్థ.. ఆనందంతో ఉప్పొంగిపోతూ.. వారందరికీ మా యొక్క హృదయపూర్వక ధన్యవాదాలు, కృతజ్ఞతలు తెలియజేసుకుంటోంది. 'భువి' నుంచి వీరందరి ఆశీస్సులతో పాటు.. 'దివి' నుంచీ విశ్వవిఖ్యాత 'ఎన్.టి.ఆర్.'గారు, 'నందమూరి హరికృష్ణ'గారు, 'నందమూరి జానకిరామ్'గార్ల ఆశీస్సులు.. మా కథానాయకునికి, మా సంస్థకి ఎప్పటికీ లభిస్తూనే ఉంటాయి.




# శ్రీ వేంకటేశ్వర స్వామిని దర్శించుకున్న సాయి దుర్గతేజ్



కలియుగదైవం తిరుమల శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని టాలీవుడ్ స్టార్ నటుడు సాయి దుర్గ తేజ్ దర్శించుకున్నారు. అలిపిరి నడక మార్గం గుండా తిరుమల చేరుకున్న సాయి దుర్గ తేజ్.. బుధవారం ఉదయం శ్రీవారి సుప్రభాత సేవలో పాల్గొన్నారు. దర్శనానంతరం రంగనాయకుల మండపంలో పండితులు వేదాశీర్వచనం అందించారు. శ్రీవారి తీర్థప్రసాదాలు అందజేసి.. పట్టువస్త్రంతో సత్కరించారు. మరోవైపు అల్లు అర్జున్ సతీమణి స్నేహ రెడ్డి కూడా ఇవాళ తిరుమలేశుడిని దర్శించుకున్నారు. కాగా, సాయి దుర్గ తేజ్ కాంపౌండ్ నుంచి వస్తున్న తాజా చిత్రం 18. రోహిత్ కేపీ దర్శకత్వం (డెబ్యూ) వహిస్తున్న ఈ మూవీలో ఐశ్వర్య లక్ష్మి ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తోంది. ఈ చిత్రాన్ని హనుమాన్ మేకర్స్ ప్రైమ్‌షో ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్‌లో తెరకెక్కిస్తున్నారు. కె నిరంజన్ రెడ్డి, చైతన్య రెడ్డి నిర్మిస్తున్నారు. తెలుగు, తమిళ, హిందీ, కన్నడ, మలయాళ భాషల్లో పాన్ ఇండియా చిత్రంగా వస్తోంది.

# మూడు భాగాలుగా 'రామాయణ'

## మొదటి భాగం 2026, రెండో భాగం 2027 దీపావళికి



రణ్‌బీర్‌కపూర్, సాయిపల్లవి సీతారాములుగా కేజీఎఫ్ యశ్ రావణుడిగా నటిస్తోన్న చిత్రం 'రామాయణ'. అమీర్ ఖాన్‌తో దంగల్ వంటి భారీ బ్లాక్‌బస్టర్ చిత్రాన్ని రూపొందించిన నితీశ్ తివారి దర్శకత్వం వహిస్తున్నాడు. ఈ సినిమా పదికాలాలు ప్రేక్షకుల హృదయాల్లో నిలిచిపోయేవిధంగా ఉండేలా మేకర్స్ చాలా కసరత్తు చేస్తున్నారు. మూడు భాగాలుగా ఈ సినిమా తెరకెక్కుతుండగా వాటిలో రెండు భాగాల విడుదల తేదీలను సోషల్ మీడియా వేదికగా వెల్లడించారు. మొదటి భాగాన్ని 2026, రెండో భాగాన్ని 2027 దీపావళికి పాన్ ఇండియాగా థియేటర్లలో రిలీజ్ చేయనున్నట్లు మేకర్స్ అధికారికంగా ప్రకటించారు. ప్రస్తుతం ఈ సినిమా షూటింగ్ శరవేగంగా జరుగుతుండగా సినిమాలోని నటీనటులు లుక్స్ లీక్‌లు కాకుండా ఉండేందుకు సెట్స్‌లోకి సెల్‌ఫోన్‌లను నిషేధించారు. ఇందులో రాముడి పాత్రలో రణ్‌బీర్ కపూర్, సీతగా సాయి పల్లవి, రావణుడిగా యశ్, హనుమంతుడి పాత్రలో సన్నీ దేవోల్, కైకేయిగా లారాదత్తా, శూర్పణఖగా రకుల్‌ప్రీత్‌సింగ్ కనిపించనున్నట్లు టాక్ నడుస్తోంది. దీనికి తెలుగు వెర్షన్ సంభాషణలు రాసే బాధ్యతలు మాటల మాంత్రికుడు త్రివిక్రమ్‌కు అప్పగించినట్లు సమాచారం.

# సాయిపల్లవి లేడీ పవర్ స్టార్ అయిందా!

బిరుదులు హీరోలకే కాదు హీరోయిన్లు సైతం అందుకుంటున్నారు. ఫ్యాన్స్ లో క్రేజ్..బాక్సాఫీస్ వద్ద సోలోగా సత్తా చాటే సత్తా ఉన్న భామలు సైతం బిరుదాంకితులవుతున్నారు. ఇండస్ట్రీలో సీనియార్టీ, అనుభవం, మార్కెట్ ఆధారంగా దక్కించుకుంటున్నారు. ఇప్పటికే లేడీ సూపర్ స్టార్ ట్యాగ్ ని నయనతార సొంతం చేసుకుంది. అమ్మడికి సౌత్ లో ఉన్న క్రేజ్ తోనే ఇది సాధ్యమైంది. తెలుగు, తమిళ్ లో సొగసరికి ప్రత్యేకమైన క్రేజ్ ఉంది.ఇక అనుష్కని స్వీటీ అంటూ ముద్దుగా పిలుచుకుంటారు అభిమానులు. అరుంధతిలాంటి చిత్రంతో బాక్సాఫీస్ వద్ద సోలోగా సత్తా చాటింది. ఆ తర్వాత మరెన్నో సోలో చిత్రాలు చేసింది. ప్రస్తుతం క్రిష్ దర్శకత్వంలో ఓ సినిమా చేస్తోంది. తాజాగా ఇప్పుడా వరుసలో సాయి పల్లవి చేరిపోయింది. అమ్మడిని ఇప్పుడంతా లేడీ పవర్ స్టార్ అంటూ కొత్త ట్యాగ్ లైన్ తో పిలుస్తున్నారు. ఇంత వరకూ సాయి పల్లవి అని మాత్రమే పిలుపించుకునే అమ్మడు లేడీ పవర్ స్టార్ అంటూ పవర్ ఫుల్ గా మార్కెట్ లోకి వస్తుంది. సాయి పల్లవి నేచురల్ పెర్ఫార్మెన్స్ గురించి చెప్పాల్సిన పనిలేదు. ఎలాంటి పాత్ర పోషించినా అందులో పరకాయ ప్రవేశం చేస్తుంది. విభిన్నమైన పాత్రలతోనే సౌత్ ఆడియన్స్ కి చేరువైంది. యువతని ఆకట్టుకోవాలంటే? అందాల తోనే మెప్పించాల్సిన పనిలేదు. నటనతోనూ దాన్ని సాధ్యం చేయొచ్చని నెటి జనరేషన్ హీరోయిన్లలో రుజువు చేసిన నటి. ఇప్పటికే పలు లేడీ ఓరియేంటెడ్ సినిమాలు చేసింది. రామాయంణంలోనూ సీతగానూ ఇప్పుడు అలరించ డానికి సిద్దమవుతుంది. %ూశ్రీంశీ =ముం% – సమంత జాక్‌పాట్ కొడుతుందా? ఎంతో మంది స్టార్ హీరోయిన్లు ఉన్నా? రామాయణంలో సీత పాత్రకు బాలీవుడ్ దర్శకుడు నితీష్ తివారీ సాయి పల్లవిని ఏరికోరి మరీ తీసుకున్నారు. అంటే అక్కడే సాయి పల్లవి గొప్పతనం మరోసారి బయట పడుతుంది. ఇటీవలే మణిరత్నం సైతం తాను అభిమానించే హీరోయిన్ గా పల్లవి ప్రశంస అందుకుంది. ఇలా దర్శక లెజెండ్ చేతనే ప్రశంస అందుకుందంటే? లేడీ పవర్ స్టార్ బిరుదుకు సాయి పల్లవి అన్ని రకాలుగా అర్హురాలే.



# సెలబ్రిటీస్ సినిమాను కాపాడలేరు..!

## జితేందర్ రెడ్డి సినిమా లీడ్ రోల్ రాకేష్ వర్రె.




ఒక సినిమా టీజర్, ట్రైలర్ ఈవెంట్ కు సెలబ్రిటీ రావడం అనేది ఈమధ్య బాగా చూస్తున్నాం. సినిమాను ప్రేక్షకుల్లో తీసుకెళ్లడం కోసం సెలబ్రిటీ ద్వారా రిలీజ్ చేస్తే దానికి ఎంతోకొంత రీచ్ ఉంటుందని అలా చేస్తారు. ఐతే లేటెస్ట్ గా రాకేష్ వర్రె లీడ్ రోల్ లో విరించి వర్మ డైరెక్షన్ లో వస్తున్న జితేందర్ రెడ్డి ప్రెస్ మీట్ లో తమ సినిమా కోసం సెలబ్రిటీస్ ట్రై చేస్తున్నామని మెసేజ్ లు చేస్తున్నామని అన్నారు రాకేష్ వర్రె. తాను హ్యాపీగా సినిమాలు చేసుకుంటూ వెళ్తున్నా కానీ నిర్మాతగా మారి తప్పు చేశానని అన్నారు. తాను నాలుగేళ్ల నుంచి సినిమా కోసమే పనిచేశానని.. ఎవరికీ చెప్పొద్దు తర్వాత జితేందర్ రెడ్డి సినిమా చేస్తూ మరోపక్క పేకమేడలు సినిమా చేశాను. ఆ సినిమా అసలు చేయకుండా ఉండాల్సిందని అన్నారు రాకేష్. ఒక సినిమా ఆడాలంటే మార్కెటింగ్, కంటెంట్ ఉండాలి. సినిమాకు వచ్చే సెలబ్రిటీస్ వల్ల సినిమా ఆడదని చెప్పారు రాకేష్. జితేందర్ రెడ్డి సినిమా ప్రమోషన్స్ కు సెలబ్రిటీస్ ట్రై చేస్తున్నామని. కానీ కుదరట్లేదని అన్నారు. ఇక ఈ సినిమా లాస్ట్ ఇయర్ డిసెంబర్ లో రిలీజ్ చేయాల్సి ఉన్నా అది కుదరక ఈ సమ్మర్ అనుకున్నాం.. కానీ అప్పుడు రిలీజ్ చేయడం కుదరక జూలై అనుకున్నాం. ఇప్పుడు నవంబర్ 8న రిలీజ్ చేయాలని అనుకుంటున్నాం అయినా సినిమా రిలీజ్ అవుతుందా లేదా అన్నది తెలియదని అన్నారు రాకేష్. ఇక తన సినీ ఫెలోస్ కి కంటెంట్ తో సినిమా చేసి డిస్ట్రిబ్యూటర్, ఎగ్జిబిటర్లకు చూపించండి. సెలబ్రిటీస్ వల్ల సినిమాకు ఏమాత్రం ఉపయోగం లేదని అన్నారు రాకేష్. ఇక జితేందర్ రెడ్డి కథ ఒక తమ్ముడు తన అన్న మీద ప్రేమతో ఈ సినిమా చేశారు. తాను మాత్రం ఒక మంచి కమర్షియల్ సినిమాలానే ఈ సినిమా చేశానని అన్నారు. ఐతే ఈ సినిమాను జితేందర్ రెడ్డి గురించి తెలిసిన వారు.. జితేందర్ రెడ్డి చూసి స్ఫూర్తి పొందిన వారు.. జితేందర్ రెడ్డి అంటే ఇష్టం ఉన్న వారు చూడాలని రాకేష్ అన్నారు. రాకేష్ స్పీచ్ చూస్తే ఈ సినిమా ను రిలీజ్ కాకుండా అడ్డు పడుతున్నది ఎవరు అన్న డిస్కషన్ మొదలైంది. జితేందర్ రెడ్డి సినిమాను విరించి వర్మ డైరెక్ట్ చేశారు. ఉయ్యాల జంపాల, మజ్ను తర్వాత విరించి వర్మ డైరెక్ట్ చేసిన సినిమా ఇది. 1980 కాలంలో జరిగిన యదార్థ కథ ఆధారంగా జితేందర్ రెడ్డిని తెరకెక్కించారు.

# 'పుష్ప-2' ఖాతాలో మరో రికార్డు




విడుదల తరువాత మరిన్ని రికార్డులు గ్యారెంటీ అంటున్న ఫ్యాన్స్ అల్లు అర్జున్, సుకుమార్‌ల కలయికలో రాబోతున్ననాలుగో చిత్రం 'పుష్ప-2 ది రూల్'. ఇంతకు ముందు వీరి కలయిలో వచ్చిన ఆర్య, ఆర్య-2, పుష్ప ఎలాంటి ఘనవిజయాలు సాధించాయో ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. ముఖ్యంగా ఈ సినిమాల్లో 'పుష్ప ది రైజ్' అల్లు అర్జున్ కెరీర్‌లో బిగ్గెస్ట్ కమర్షియల్ హిట్‌గా నిలిచింది. అంతేకాదు కెరీర్ పరంగా బన్నీని ఒకేసారి వంద మెట్లు ఎక్కించింది.

70 సంవత్సరాలుగా తెలుగు సినీ పరిశ్రమను ఊరిస్తూ వచ్చిన ప్రతిష్మాత్మక కేంద్ర పురస్కారం కూడా 'పుష్ప ది రైజ్' చిత్రంతో అల్లు అర్జున్‌ను వరించింది. ఆ చిత్రానికి ఉత్తమ నటుడిగా జాతీయ అవార్డును ఆయన సొంతం చేసుకున్నారు. ఇక ప్రస్తుతం పుష్ప ది రైజ్ చిత్రానికి సీక్వెల్‌గా రూపొందుతున్న 'పుష్ప-2' ది రూల్ గురించి ప్రపంచ వ్యాప్తంగా సినీ ప్రేమికులు ఎదురుచూస్తున్నారు. ప్రస్తుతం చిత్రీకరణ తుది దశలో వున్న ఈ చిత్రాన్ని డిసెంబరు 5న విడుదల చేస్తున్నారు.

రష్మిక మందన్న నాయికగా నటిస్తున్న ఈ చిత్రంలో ఫహాద్ ఫాజిల్ ప్రతినాయకుడిగా నటిస్తున్నారు. అయితే ఈ చిత్రం ఓవర్సీస్‌లో ఒకరోజు ముందు డిసెంబర్ 4న విడుదల కానుంది. అయితే ఇప్పటికే పలు రికార్డులను నెలకొల్పిన పుష్ప-2 చిత్రం తన రికార్డుల ఖాతాలో మరో ఘనతను నమోదు చేసుకుంది. అమెరికాలో ఈ చిత్రం ప్రీ సేల్స్ బుకింగ్స్ ఓపెన్ చేయగా టికెట్లు రికార్డు స్థాయిలో అమ్ముడయ్యాయి. అత్యంత వేగంగా 15 వేల టికెట్లు సేల్ అయినట్లుగా నిర్మాతలు తెలిపారు. ఇది ఓవర్సీస్‌లో హీరో కెరీర్‌లోనే ఆల్‌టైమ్ రికార్డుగా ప్రకటించారు. అంతేకాదు ఓ భారతీయ చిత్రానికి ఇంత వేగంగా ఇంతటి స్థాయిలో బుకింగ్స్ జరగడం ఇదే తొలిసారి అని మేకర్స్ విడుదల చేసిన పోస్టర్‌లో తెలిపారు. ఇక తమ హీరో ఖాతాలో నమోదైన మరో రికార్డును తెలుసుకుని అల్లు అర్జున్ అభిమానులు సంతోషపడుతున్నారు.

Printed , Published and Owned by Marepally Ashok , Printed at Dilip Offset Printers, H.NO. 4-110, Durga Nagar, Dilsukhnagar, Hyderabad , Ranga Reddy District - 500060 and Published from H. No 18-353/1,Vijaya Nagar Colony, Hajipally Road, Farooq Nagar, Ranga Reddy District — 509216 Telangana State.
Editor : Marepally Ashok, RNI.No :TELTEL/2023/85745. E mail id : ashok.laghs123@gmail.com. Cell. No: 8978701613